నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES

## బీఆర్ఎస్‌వైపే యువత

**కాంగ్రెస్, బీజేపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**

మాట తప్పని నాయకుడు సీఎం కేసీఆర్

చెప్పిన దానికంటే ఎక్కువే చేసినం..

ఇప్పుడూ చేసేదే చెప్తున్నం

3లో..

మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటలో యువకులతో ఆత్మీయ సమ్మేళనం

ముక్తకంఠంతో బీఆర్ఎస్‌కు మద్దతు

కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లోకి చేరికలు



సూర్యాపేటలో ఏర్పాటు చేసిన యువకుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఉన్నత విద్యామండలి మాజీ సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఆర్టీఐ కమిషన్ మాజీ సభ్యుడు కట్టా శేఖర్‌రెడ్డి

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ సర్కారుపై యువతకు పూర్తి విశ్వాసం ఉన్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ (ఆర్‌వీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువకుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని, ఇప్పుడేదో చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతున్నదని ఎద్దేవా చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను పెడదోవ పట్టిస్తున్న కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 16

## సకల సౌలత్‌ల ఒడి.. సర్కారు బడి

స్వరాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు, నాణ్యమైన విద్య

మన ఊరు-మన బడితో మారిన రూపురేఖలు

ఆంగ్ల మాధ్యమం అమలు

సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

సంక్షేమ హాస్టళ్ల తరహాలో సీఎం బ్రేక్‌ఫాస్ట్

ఉచితంగా యూనిఫామ్, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ అందజేత

ఉమ్మడి జిల్లాలో 2లక్షలకు పైగా విద్యార్థులకు లబ్ధి

5లో..



నల్లగొండలోని పద్మానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులు

స్వరాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇంగ్లిష్ మీడియంలో బోధనతోపాటు డిజిటల్ క్లాసులను పెట్టింది. మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడితో సకల సౌకర్యాలు కల్పించింది. నేడు ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకున్నాయి. విద్యార్థుల ఆకలి బాధ తీర్చేందుకు ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతోపాటు కొత్తగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నది. విద్యార్థులు కూడా చదువుతోపాటు వివిధ రకాల పోటీ పరీక్షల్లో రాణిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,113 ప్రభుత్వ బడుల్లోని 2,37,930 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.

– రామగిరి, నవంబర్ 16

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. ఆత్మగౌరవం

70 ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేశాం

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు పదవులపై ఉన్న సోయి ప్రజలపై ఉండదు

2లో..

పంటలు ఎండుతున్న తరుణంలో సాగు నీరు అందించి ఆదుకున్నాం

గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం



గరిడేపల్లి మండలం అప్పన్నపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



నూతనకల్ మండలం మాచనపల్లిలో ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

## మీలో ఒకడిగా ఉంటున్నా.. ఆశీర్వదించండి

ఐదేండ్లకు ఒక్కసారి వచ్చే నాయకులు మనకు వద్దు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అన్ని వర్గాల ఆశలు

8లో..

కాంగ్రెస్, బీజేపీవి భూటకపు హామీలు

నూతనకల్ మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం



మోతె మండలం అన్నారిగూడెంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## అందుబాటులో ఉండే నాయకుడికి అండగా ఉండాలి

డబ్బు సంచులతో వచ్చే స్వార్థపరులకు బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం

4లో..

కాంగ్రెస్‌కు ఓటేసి కొత్త సమస్యలు తెచ్చుకోవద్దు

మోతె మండలంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రచారం